# విషయ సూచిక



## అనుబంధము



## క్రియాప్రకరణం

రాఘాస్వామి సహాయ

# సంస్కృత మార్గ దర్శి

వాక్యకారం వరరుచిం
భాష్యకారం పతంజలిం
పాణినిం సూత్రకారంచ
ప్రణతోస్మి మునిత్రయం॥

భారతీయ విజ్ఞానం ప్రాచీన కాలమునుండి సంస్కృత భాషలో పదిల పరచబడింది. మహర్షులు కఠిన వ్యాకరణ నియమాలచే కట్టుదిట్టం చేసియున్నందున భాష దేశ కాలాలబట్టి మార్పు చెందక విస్తరించుచున్నది. అందుచేతనే సుళువు తెలిస్తే పూర్వ సంస్కృత గ్రంథాల మూలములను అర్థము చేసుకొని ఆనందించటానికి ఎక్కువ శ్రమపడ నక్కరలేదు, అవి అన్నియు మృదు మధురమైన తేలిక భాషలోనే రచింపబడినవి. మూలమును విడిచి తర్జుమాలతో తృప్తిపడవనిలేదు. వివిధ వ్యాఖ్యానాలతో చీకాకుపడ నవసరములేదు. స్వయముగా రచనచేయుట మొదట కష్టమనిపించినను అనుభవము మీద తేలిక పడును.

2 తెలుగు, హిందీ, మళయాళము, మొదలైన భారతీయ భాషలన్నీ సాధారణ వ్యవహారములలో గూడ సంస్కృత పదాలనే విరివిగా ఉపయోగించుకొనుచు పుష్టి అందము చేకూర్చుకొన్నవి. అందుచే భారతీయులకు పూర్వ పరిచయమువల్ల వాక్యములోని సంస్కృత పదాలను గుర్తించడం అర్థం చేసికొనడం సులభం. పాశ్చాత్య భాషల నేర్చుకొనుటకు చేయవలసినంత కృషి పనిలేదు.

3 ప్రాతిపదికలు, ధాతువులు అవ్యయములు అనే మూల పద సముదాయములనుండి సంస్కృత భాష విస్తరించింది. వాక్య నిర్మాణానికి ముందు, ప్రాతిపదికకు విభక్తి ప్రత్యయము, ధాతువునకు క్రియా ప్రత్యయము చేరి పదములు ఏర్పడును. అవ్యయ పదములకు ఏలాటి రూపముల మార్పు ఉండదు విభక్తి ప్రత్యయాలు క్రియా ప్రత్యయాలు వాక్యములోని పదము లన్నింటికినిగల అన్యోన్య సంబంధము తెలుపును. వీటిని గుర్తించిన యడల వాక్యార్థము స్పష్టమగును.

4 నామవాచకాలు, సర్వనామాలు విశేషణాలు అనే భాషా భాగాలకు చెందిన పదాలు వాక్యంలో ఎక్కువగా ఉంటవి. ఇవి అన్నియు ప్రాతిపదికలకు ఏడు విభక్తి ప్రత్యయములు చేర్చుటచే ఏర్పడినవే. అవి తెలుగులో వలెనే ఆయా విభక్తి అర్థమును తెలుపును.

వాక్యములో క్రియా పదము ఏర్పడటానికి ధాతువుకు ఏదో ఒక క్రియా ప్రత్యయము చేర్చవలెను. ఈ క్రియా ప్రత్యయం ఉత్తమ పురుష, మధ్యమ పురుష, ప్రథమ పురుష అను మూడు పురుషలలో (1st person 2nd person or 3rd personలో) దేనినైననుసూచించును, నేను (మేము) నీవు (మీరు) వాడు (అది, ఆమె, వారు) అను వారిలో క్రియకు కర్త ఎవరయినది తెలుపును.

అవ్యయపదాలు కూడ వాక్య సమన్వయానికి తోడ్పడును.

5 విభక్తి ప్రత్యయాలు :- విభక్తులు ఏడు మాత్రమే. సంబోధనప్రథమ అనేది ప్రథమా విభక్తిలో చేరినదే. అది పిలుపును తెలియజేయును. సాధారణముగా రూపాలలో రెండింటికి భేదములేదు. ఏకవచనములో కొన్నిచోట్ల మాత్రమే కొద్ది రూపభేదముండను.

ఏక వచనాన్ని సూచించుటకు ఏడు విభక్తులలో ప్రత్యేకమైన అక్షరాలు ప్రాతిపదికకు చేర్చుతవి. అలాగే బహువచనము సూచించే ప్రత్యయాలు వేరు. అంతేకాక ద్వివచనము అనేది సంస్కృత భాషలో ఉన్న ప్రత్యేకత. అనగా రెండు వస్తువుల సూచించే ఏకపదాలు ఈ సప్త విభక్తులలోను గలవు. వీటి సూచకాక్షరములను గూడ గుర్తించాలి.

ఉదాహరణకు 'మరుత్' అనే మూలపదము తీసికొని ఏకవచనములోను, ద్వివచనములోను, బహువచనములోను, సప్త విభక్తుల రూపాలు దిగువ పట్టికలో చూపబడినవి. వాటి అర్థము విభక్తి వచనము ననుసరించి వ్రాయబడినది. ప్రత్యేకముగా గమనిలచుటకై విభక్తి సూచక అక్షరముల (ప్రత్యయములు) విడదీసి వ్రాయబడినవి.

---

## పట్టిక

సారాంశము,

(సు) (సు) అం ఆ ఏ అః, అః ఇ. ఏకవచనముకు సూచించును ఔ, ఔ, ఔ, భ్యాం భ్యాం భ్యాం ఓః ఓః ద్వివచము సూచించును

అః అః అః భిః భ్యః భ్యః నాం సు అను నవి బహువచనమును సూచించును

---

## పట్టిక

### తకారాంత పులింగము మరుత్ – గాలి, వాయుదేవుడు

| విభక్తులు | ప్రథమ | సం ప్రథమ | ద్వితీయ | తృతీయ | చతుర్థి | పంచమి | షష్ఠి | సప్తమి |
|---|---|---|---|---|---|---|---|---|
| ఏక | మరుత్ | మరుత్ | మరుతం | మరుతా | మరుతే | మరుతః | మరుతః | మరుతి |
| వచనము | (సు) | (సు) | అం | ఆ | ఏ | అః | అః | ఇ |
| | గాలి | ఓ గాలి | గాలిని | గాలిచేత | గాలికొరకు | గాలినుండి | గాలియొక్క | గాలియందు |
| ద్వి | మరుతౌ | మరుతౌ | మరుతౌ | మరుద్భ్యామ్ | మరుద్భ్యామ్ | మరుద్భ్యామ్ | మరుతోః | మరుతోః |
| వచనము | ఔ | ఔ | ఔ | భ్యామ్ | భ్యామ్ | భ్యామ్ | ఓః | ఓః |
| రెండు | గాలులు | గాలులారా | గాలులను | గాలులచేత | గాలులకొరకు | గాలులనుండి | గాలులయొక్క | గాలులందు |
| బహు | మరుతః | మరుతః | మరుతః | మరుద్భిః | మరుద్భ్యః | మరుద్భ్యః | మరుతాం | మరుత్సు |
| వచనము | అః | అః | అః | భిః | భ్యః | భ్యః | ఆమ్ | సు |
| | గాలులు | గాలులారా | గాలులను | గాలులచేత | గాలులకొరకు | గాలులనుండి | గాలులయొక్క | గాలులందు |

## 6 నా మ వా చ కా లు

వీటి మూలపదాలు మనుష్యుల పేర్లు, వస్తువుల పేర్లు మొదలైనవి ఏవి అయిననూ గావచ్చును.

ఈ ప్రాతిపదికల సహజరూపము చివర హల్లు ఉంటె హలంతము లంటారు. సాధారణంగా చ, జ, త ద న భ ర వ శ ష స హ అనే హల్లులు ఉంటవి.

ప్రాతిపదిక అచ్చుతో అంతమై ఉంటె అజంతములు. అ ఆ ఇ ఈ ఉ ఊ ఋ ౠ మొదలైనవి అచ్చులు.

ప్రాతి పదికలు 1. పుంలింగము, 2. స్త్రీ లింగము 3. నపుంసక లింగము అని మూడు విధములు. మొదటివి పురుషుల పేర్లు మొదలైనవి తెలుపును. స్త్రీలపేర్లు మొదలైనవి స్త్రీలింగము లగును. మిగతవి నపుంసక లింగములు.

ప్రాతిపదిక నిజరూపము బట్టి, నిఘంటువు ప్రకారము, లింగభేదము తెలిసికొనవలసియుండును.

ఉదాహరణ- గ్రంథః- పులింగము; పుస్తకం- నపుంసకలింగము

ఈ దిగువ పట్టికలో హలంతములు, అజంతములు, క్రమముగా పులింగము స్త్రీ లింగము నపుంసక లింగములలో ఉదాహరణలు ఈయబడినవి.

---

హలంతశబ్దములు -

| | పుంలింగము | స్త్రీలింగము | నపుంసకలింగము |
|---|---|---|---|
| చ | జలముచ్ - మేఘము | త్వచ్ - చర్మము | సువాచ్ - బాగపలుకునది |
| జ | భిషజ్ - వైద్యుడు | స్రజ్ - దండ | అసృజ్ - నెత్తురు |
| త | మరుత్ - వాయువు | హరిత్ - పచ్చని | యకృత్ - మాంసము |
| ద | దివిషద్ - దేవత | మర్మవిద్ - రహస్యము తెలిసిన | హృద్ - మనస్సు |
| ధ | బుధ్ - జ్ఞాని | క్షుధ్ - ఆకలి | విస్రబ్ధ్ - నిశ్చలమైనది |
| న | ఆత్మన్ - ఆత్మ | సీమన్ - దేశము | గుణిన్ - గుణముకలది |
| శ | విశ్ - వైశ్యుడు | దిశ్ - దిక్కు | తాదృశ్ - అట్టిది |
| ష | ద్విష్ - ద్వేషించువాడు | త్విష్ - ప్రకాశించునది | సితత్విష్ - తెల్లగా ప్రకాశించునది |
| స | వేధస్ - బ్రహ్మ | సుమనస్ - మంచి మనసుకలది | మనస్ - మనస్సు |
| హ | లిహ్ - రుచిచూచువాడు | ఉపానహ్ - పాదుక | లిహ్ - ఆస్వాదించునది |

అజంతశబ్దములు

| | | | |
|---|---|---|---|
| ఇ | హరిః - విష్ణువు | మతి - బుద్ధి | వారి - నీరు |
| ఈ | సుధీః - తెలిసినవాడు | గౌరీ - పార్వతి | ప్రధి- |
| ఉ | శంభుః - శివుడు | ధేను - గోవు | మధు - తేనె |
| ఋ | ధాతృ - బ్రహ్మ | మాతృ - తల్లి | కర్తృ - చేయునది |
| అ | రామః - రాముడు | రమా - లక్ష్మి | ఫలమ్ - ఫలము |

అనుబంధములో పైన కనుబర్చిన ప్రాతి పదికల కన్నిటికిని ఏడు విభక్తులలో ఏక వచనములో ఏర్పడిన రూపాలు తరువాత ద్వివచనము బహువచనములలో ఏర్పడిన రూపాలు వివరంగా చూపబడినవి. అవి అన్నియు వ్యాకరణ సూత్రముల ప్రకారం దోషరహితముగా ఏర్పడినవి ఈ రూపాల నన్నిటిని పరిచయమునకై కొన్ని సార్లు చదివి పరిశీలించ వచ్చును. కంఠస్థము చేయ పనిలేదు. ఆ యా పదముల విభక్తి సూచకాక్షరముల గుర్తు పట్టగల సామర్థ్యము కలిగితేచాలు. సంస్కృత వాక్యములోని ఏపదముకుగాని విభక్తిని గుర్తించి అర్థమును మనసున నిలుపుకొనవచ్చును.

7 నామవాచక రూపాలు ఏర్పడుటలో గమనించవలసిన విషయములు

1 హలంత ప్రాతి పదికలు మూడు లింగములలో ఒకేరీతిగా విభక్తి ప్రత్యయాలను చేర్చుకొని పదాలుగా ఏర్పడినవి. హల్లుల బట్టి భేదమేగాని వేరే భేదములేదు.

2 నపుంసక లింగములో ప్రథమా విభక్తి మూడు వచనములలో కొద్ది రూపభేదముగలదు. ఏక, ద్వి, బహువచనములలో క్రమంగా అమ్. ఇ. ఈ అను ప్రత్యయాలు చేరును. సంబోధనప్రథమ లోను ద్వితీయా విభక్తిలోను అవే రూపములు ఉండును.

3 అజంత శబ్దములలో విభక్తి ప్రత్యయాలు చేరినపుడు సంధి సూత్రాలను బట్టి ప్రాతిపదికలకు కొద్ది మార్పులు కలుగును. విభక్తి వచనము గుర్తించుటకు అవి అడ్డురావు.

4 అకారాంతములైన పుంలింగ నపుంసకలింగ ప్రాతిపదికలకు కొన్ని చోట్ల విశేష రూపాలు ఏర్పడినవి.

తృతీయ బహువచనము రామైః ఫలైః (భిః రాలేదు)

పంచమి ఏకవచనము - రామాత్ ఫలాత్ (అః రాలేదు)
షష్ఠి ఏకవచనము- రామస్య- ఫలస్య

5 పుంలింగ ప్రాతి పదికలకు ఆ ఈ ఊ ఈ అను అక్షరములు చివరన చేర్చుటచే సాధారణంగా స్త్రీలింగ ప్రాతి పదికలు (bases)అగును

ఉ:- బాలః- బాలా, కుమారః - కుమారీ; వర్తకః - నర్తకీ; కమండలుః - కమండలూ మొదలైనవి

తకారాంతములకు

ఉ:- ఈ చేరును జాగ్రత్ -జాగ్రతీ- పచత్ పచంతీ మొదలైనవి

6 కొన్ని ప్రాతి పదికలకు అ, ఆమహ, ఇయ మొదలగు తద్ధిత ప్రత్యయములు చేరుటచే నూతన ప్రాతి పదిక లేర్పడును. ఉః వాసు ఉదా:- వాసుదేవః; పితామహః; క్షత్రియః మొదలైనవి

7 విభక్తి ప్రత్యయాలు చేరిన తరువాత ఒకే రూపమున ఉన్న పదాలకు సందర్భమునుబట్టి విభక్తి వచనము గమనించి అర్థము చెప్ప వలెను.

| | | |
|---|---|---|
| విభక్తులు | | |
| పంచమీ, షష్ఠి | మరుతః 2 | ఏక వచనము |
| ప్రథ; సం ప్ర; ద్వి | మరుతౌ 3 | ద్వి ,, |
| తృ, చ, పం:- | మరుద్భ్యామ్ 3 | |
| షష్ఠి, స :- | మరుతోః 2 | |
| ప్ర; సం ప్ర; ద్వి | మరుతః 3 | బహు ,, |

8 సర్వనామములు వాక్యములో నామవాచకాలకు బదులుగా వాడుతారు. పదములకు లింగ వచన విభక్తిని బట్టి రూపాలుమారుతవి

తత్ అనే ప్రాతిపదిక సః, సా, తత్ అను రూపాలను పుంలింగ స్త్రీలింగ, నపుంసక లింగములలో ధరించును. వాడు, ఆమె, అది

అని అర్థము ఇచ్చును. ఉదాహరణగా, ఏడు విభక్తులలోను ఏర్పడిన రూపాలు చూపబడినవి. లింగభేదముచే కలిగిన వ్యత్యాసములను గమనించాలి.

పుంలింగము - వాడు

| | 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 |
|---|---|---|---|---|---|---|---|
| ఏ | సః | తం | తేన | తస్మై | తస్మాత్ | తస్య | తస్మిన్ |
| ద్వి | తౌ | తౌ | తాభ్యామ్ | తాభ్యామ్ | తాభ్యామ్ | తయోః | తయోః |
| బ | తే | తాన్ | తైః | తేభ్యః | తేభ్యః | తేషామ్ | తేషు |

స్త్రీ లింగము - ఆమె

| | 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 |
|---|---|---|---|---|---|---|---|
| ఏ | సా | తాం | తయా | తస్యై | తస్యాః | తస్యాః | తస్యాం |
| ద్వి | తే | తే | తాభ్యామ్ | తాభ్యాం | తాభ్యాం | తయోః | తయోః |
| బ | తాః | తాః | తాభిః | తాభ్యః | తాభ్యః | తాసాం | తాసు |

నపుంసక లింగము - అది.

| | 1 | 2 | 3 | |
|---|---|---|---|---|
| ఏ | తత్ | తత్ | తేన | కడమవి పుంలింగము వలెనె ఉంటవి. |
| ద్వి | తే | తే | తాభ్యాం | నపుంసక పదములకు ప్రథమ ద్వితీయంలో |
| బ | తాని | తాని | తైః | ప్రత్యేక ప్రత్యయములు చేసును. |

అహం - నేను (అస్మత్); త్వం - నీవు (యుష్మత్) అను సర్వనామాలకు ఏర్పడిన రూపములు దిగువన చూపించ బడినవి. వీటికి లింగ భేదము లేదు. హ్రస్వరూపాలను కూడ గమనించవలెను

అస్మత్ - నేను

| | 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 |
|---|---|---|---|---|---|---|---|
| ఏ | అహం | మాం<br>మా | మయా | మహ్యం<br>మే | మత్ | మమ మే | మయి |
| ద్వి | ఆవాం | ఆవాం<br>నౌ | ఆవాభ్యామ్ | ఆవాభ్యామ్- నౌ | ఆవాభ్యామ్ | ఆవయోః<br>- నౌ | ఆవయోః |
| బ | వయం | అస్మాన్<br>నః | అస్మాభిః | అస్మభ్యమ్ నః | అస్మత్ | అస్మాకం<br>నః | అస్మాసు |

యుష్మత్ - నీవు

| | 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 |
|---|---|---|---|---|---|---|---|
| ఏ | త్వం | త్వామ్<br>- త్వా | త్వయా | తుభ్యమ్<br>- తే | త్వత్ | తవ<br>- తే | త్వయి |
| ద్వి | యువామ్ | యువామ్<br>-వామ్ | యువాభ్యామ్ | యువాభ్యామ్<br>-వామ్ | యువాభ్యాం | యువయోః<br>వామ్ | యువయోః |
| బ | యూయమ్ | యుష్మాన్<br>వః | యుష్మాభిః | యుష్మభ్యమ్<br>వః | యుష్మత్ | యుష్మాకమ్-వః | యుష్మాసు |

హ్రస్వరూపాలు- ద్వితీయ, చతుర్థి, షష్ఠి విభక్తులందుమాత్రమే గలవు. వీటిని వాక్యము మొదట వాడరు. సంబోధన వాచకము తరువాత వాడరు. సముచ్చయములైన చ, వా, హా, ఏవ తరువాతను ఉపయోగించరు.

అనుబంధములో విభక్తిని వచనమును గుర్తించుటకు వివిధ సర్వనామ ప్రాతి పదికలు పొందిన రూపాలు వివరింపబడినవి. సంఖ్యా వాచకాలు, వరుసను తెలుపు సర్వ నామ పదములుకూడ చూపబడినవి.

## 9 విశేషణములు -

విశేష్యములను అనగా నామవాచక సర్వనామ పదములలో దేనినిగాని ఇవి వర్ణిస్తవి. వీటి ప్రాతి పదికలకు లింగభేదము లేదు. కాని వర్ణింపబడె విశేష్యము యొక్క లింగ, వచన, విభక్తుల ననుసరించి విశేషణ రూపాలు ఏర్పడును వాక్యములో ఒకవిశేష్యమును అనేక విశేషణములు వర్ణించ వచ్చును. సంస్కృత భాషలో ప్రతి విశేషణము విభక్తి ప్రత్యయమును ధరించవలెను. ఇందుచే వాక్యనిర్మాణము మొదట కష్ట మనిపించినను నిర్మింపబడిన వాక్యములు సులభముగా స్పష్టముగా అర్థము చేసికొనవచ్చును. విశేషణముల క్రమ ప్రకారం ఒకచోట చేర్చి అర్థము చెప్పవచ్చును.

ఉదాహరణ- అహం, శ్వేతం, సుందరం అశ్వం పశ్యామి
నేను తెల్లని సుందరమైన గుర్రమును చూచుచున్నాను

ధాతుజన్య విశేషణములు మొదలైనవి తరువాత వివరించబడును.

10 క్రియలు-ఇవి ధాతువులు (Root) అనే మూల పదాలకు ప్రత్యయము చేరుటచే ఏర్పడును. వాక్యములో అహం- నేను అనేది కర్తయైనచో ఉత్తమ పురుష సూచించు ప్రత్యయము చేరును. కర్త- త్వం-నీవు అయినచో మధ్యమపురుష ప్రత్యయము ధాతువుకు చేరును కర్త సః-వాడు అయినచో ప్రథమ పురుష ప్రత్యయము వచ్చును పురుషలు మూడు మాత్రమే గలవు.

ఏకవచనములోను, ద్వివచములోను, బహువచనములోను వేరు వేరు ప్రత్యయములు చేరతవి.

ఉదాహరణ - నమః= నమస్కరించుట దీని క్రియాపదములు అర్థము గమనించవలెను.

| ఏకవచనం | ద్వివచనము | బహువచనము |
| --- | --- | --- |
| అహం నమామి | ఆవాం నమావః | వయం నమామః |
| నేను నమస్కరింతును | మేమిద్దరమునమస్కరించుదుము | మీరందరు నమస్కరింతుము |
| త్వం నమసి | యువాం నమథః | యూయం నమథ |
| నీవునమస్కరించుదువు | మీరిద్దరునమస్కరిందురు | మీరందరునమస్కరించుదురు |
| సః నమతి | తౌ నమతః | తే నమంతి |
| వాడునమస్కరించును | వారిద్దరు నమస్కరింతురు | వారందరు నమస్కరింతురు |

ప్రత్యయములు పట్టిక

| | ఏ | ద్వి | బ |
| --- | --- | --- | --- |
| ఉత్తమ పురుష | మి | వః | మః |
| మధ్యమ పురుష | సి | థః | థ |
| ప్రథమ పురుష | తి | తః | అంతి |

11 సాధారణంగాపరస్మైపద ఆత్మనేపదఅని ధాతువులురెండ విధములు పైన చెప్పబడిన తొమ్మిది ప్రత్యయములు పరస్మైపద ధాతువులకు చేర్చబడేవి. తిఙ ప్రత్యయములు అంటారు. ఆత్మనే పద ధాతువులకుచేరు ప్రత్యయములు చాలవరకు వీటిని పోలియుండును. వాటిని తఙ ప్రత్యయాలు అందురు. పోలిక గమనించుటకు రెండును ప్రక్క ప్రక్కను చూపబడినవి.

| ప్ర. ప్రత్యయములు | | | ఆ ప్రత్యయములు | | |
| --- | --- | --- | --- | --- | --- |
| మి | వః | మః | ఇ | వహే | మహే |
| సి | థః | థ | సే | ఆథే | ధ్వే |
| తి | తః | అంతి | తే | ఆతే | అంతే |

ఉదాహరణ -

వద్= చెప్పుట పరస్మైపద; వంద్=నమస్కరించుట ఆత్మనేపద

| | ఏ | ద్వి | బ | ఏ | ద్వి | బ |
|---|---|---|---|---|---|---|
| ఉ | వదామి | వదావః | వదామః | వందే | వందావహే | వందామహే |
| మ | వదసి | వదథః | వదథ | వందసే | వందేథే | వందధ్వే |
| ప్ర | వదతి | వదతః | వదంతి | వందతే | వందేతే | వందంతే |

కొన్ని ధాతువులు- ఉభయపదులు పరస్మైపదధాతువులకుకూడ కొన్ని సమయములలో ఆత్మనేపద ప్రత్యయములు చేరును. కొన్ని ధాతువులకు అర్థములో తేడా చాలాస్వల్పము.

ఉదాహరణ :- నమామి (పరస్మై) - నమస్కరింతును.
వందే (ఆత్మనేపద) - నమస్కరించుకొందును.

## 12 వికరణములు –

ధాతువులన్నియు పది గణములు లేక వికరణములుగా విభజింపబడినవి. సాధారణముగా వికరణ భేదము బట్టి అర్థము మారదు. పరస్మైపద ధాతువులకు ప. ప్రత్యయాలు, ఆత్మనేపద ధాతువులకు ఆ. ప్రత్యయాలు చేరుతవి.

అవసరమైనప్పుడు వివిధ వికరణముల భేదాను గుర్తించుటకు దిగువ పట్టిక ఈయబడినది. పురుషను తెలుపు ప్రత్యయము చేరుటకు ముందు ధాతువు చివరన కొన్ని అక్షరములు చేరును. కొన్ని లకారములలోనే ఈ మార్పులు గలుగును అవి తరువాత వివరించబడును.

| వికరణములు, | మార్పు | ధాతువు; అర్థము | | ప | ఆ |
|---|---|---|---|---|---|
| 1 భ్వాదులు- | అ | నయ్ : | తీసికొనిపోవు | నయతి- | నయతే |
| 2 అదాదులు- | - | దుహ్ : | పాలుపిండు | దోహ్మి- | దుహే |
| 3 జుహోత్యాదులు- | - | ధా : | ఉంచు | దధాతి- | ధత్తే |
| 4 దివాదులు- | య | దివ్ : | ప్రకాశించు | దీవ్యతి- | దీవ్యతే |
| 5 స్వాదులు- | ను | సు : | రసముతీయు | సునోతి- | సునుతే |
| 6 తుదాదులు- | అ | క్షిప్ : | త్రోయుట | క్షిపతి - | క్షిపతే |
| 7 రుధాదులు- | న | క్షుద్ : | పిండిచేయు | క్షుణత్తి- | క్షుంతే |
| 8 తనాదులు- | ఉ | తన్ : | విస్తరించు | తనోతి - | తనుతే |
| 9 క్ర్యాదులు- | నా | క్రీ : | కొనుగోలుచేయు | క్రీణాతి- | క్రీణీతే |
| 10 చురాదులు- | అయ | చుర్ : | దొంగిలించు | చోరయతి- | చోరయతే |

గమనిక- 1, 4, 6, 10 వికరణాల ధాతువులు అకారాంతములు.-
ప్రత్యయాలు చేరునపుడు మూలపదాలకు [Roots] మార్పురాదు.
2 వికరణములో ధాతువులోనికి ప్రత్యయము చేరిపోవును.
ఉ: అద్మి, స్థః, మొదలైనవి
3 వికరణములో ధాతువు మొదటి హల్లు మార్పుచెంది ద్విరుక్తము Reduplication అగును. ఉ- ద ధా తి. మొదలగునవి.

5, 7, 8, 9 వికరణ ధాతువుల రూపము కొద్దిగా మారి క్రమముగా ను, న, ఉ, నా అను అక్షరములు కలిసనతరువాత ప్రత్యయాలు చేరును.

ప్రధానమైన విషయము- క్రియాపదముల పురుషను వచనము గుర్తించుటన్నే.

అనుబంధములో పది వికరణ ధాతువులకు పరస్మైపదలో ఏర్పడిన తొమ్మిది రూపాలు, ఆత్మనేపదలో ఏర్పడిన తొమ్మిది రూపాలు విశదించబడినవి.

తరువాత తరచుగా వచ్చే ధాతువులపట్టీ ఇవ్వబడినది. వాటి అర్థము, వికరణ సంఖ్య ఏ పద అయినది, మార్పడినరూపములు ఇవ్వబడినవి.

13 క్రియాపదముయొక్క కాలములు అర్థకములు మొత్తము పది గలవు. వాటిని (Tenses and Moods) లకారములు అంటారు

A వర్తమానకాలము – ఒకటి

i లట్ - Present :- ప్రస్తుతము జరుగుతున్న విషయమును క్రియ తెలుపును

ఉ : వదతి చెప్పుచున్నాడు  గచ్ఛతి : పోవును

## B భూతకాలములు మూడు

### 1 లఙ్, అనద్యతన భూతము- Imperfect

ఇంతకుముందు కొద్దికాలము క్రిందట జరిగిన విషయము, ఇంకను పూర్తిగాని విషయముల తెలుపును.

ఉ: అగచ్ఛత్ - పోవుచుండెను, పోయెను.

### ii లుఙ్ - సామాన్య భూతకాలము- Aorist

జరిగిన విషయము ఏకాలపు కాలము అని చెప్పకుండా ఉన్నపుడు ఎల్లపుడు జరుగుచున్న, జరిగిన విషయముల క్రియ తెలుపును.

ఉ: సః అధ్యైష్ట వేదాన్, త్రిదశాన్ అయష్ట.

అతడు వేదములు చదివెను, దేవతల యజించెను.

[illegible] అదాత్ = [illegible] కాలము అన్నదానము చేసెను.

### iii లిట్- పరోక్ష భూతము- Perfect

ఎప్పుడో జరిగినది కర్త చూడని విషయము తెలుపును.

ఉ: తాం తాటకాఖ్యాం నిజఘాన రామః.

ఆ తాటకి అనుదాని రాముడు చంపెను.

రామో నామ బభూవ- రాముడను పేరుగలవాడు ఉండెను

## C భవిష్యత్ కాలములు- రెండు

i లుట్ - Peri phrastic Future -కొంతకాలము అయిన తరువాత జరుగబోవు విషయము తెలుపును.

ఉ: భవితాస్మి - అయ్యెదను.

## ii లృట్ భవిష్యత్ Future

కొద్దికాలములో జరుగబోవు విషయమును తెలుపును

ఉ: గమిష్యతి=పోగలడు. వదిష్యంతి=ఇంక మీదట చెప్పగలరు మొదలైనవి.

## D అర్థకములు_ Moods నాలుగు

1 లృఙ్-సంకేతః లేక చేదర్థకము-Conditional·
జరిగినట్లయితే లేక జరిగే యెడల అనే పరిస్థితిని సూచించును. వాక్యము పూర్వభాగము వలెనే ఫలితాంశమైన ఉత్తరభాగమునందును క్రియా రూపము వాడవలెను.

ఉదా- సువృష్టిః అభవిష్యత్ చేత్ తదా సుభిక్షం భవిష్యత్. మంచివర్షము కలిగే యెడల అపుడు ధాన్యవృద్ధి అగును.

2. లోట్ —ఆజ్ఞా-Imperative mood.

ఆదేశము, ప్రార్థన, ఆశీర్వచనము, మర్యాదపూర్వకమైన ప్రశ్న సలహా, సామర్థ్యము మొదలైనవి క్రియ సూచించును.

ఉ:- శుశ్రూషస్వ గురూన్;= పెద్దలకు సేవచేయుము;

3. విధి లిఙ్; Potential Mood

క్రిందివారికి ఆదేశము· ఆజ్ఞ యిచ్చునపుడు వాడుదురు. నిమంత్రణము-పుట్టి ఆహ్వానము; అధీష్ట - గాఢ్యత నిర్వర్తింపుమని చెప్పుట: సంప్రశ్న- మర్యాదగా ప్రశ్నించుట, ప్రార్థన - ప్రాధేయపడుట, సూచించును. సందర్భమునుబట్టి Imperitve గాని Potential గాని- లోట్, లేక, లిఙ్ - ఏదియైనను వాడుదురు.

ఉ. త్వం కన్యాం. వహేః. నీవు కన్యను భరించవలెను.

4. ఆశీః లింఙ్ ; Benedictive Mood.

ఆశీర్వచనము, కోరికను, తెలుపును.

ఉ; చిరంజీవేత భవాన్ - తమరు చిరకాలము జీవించుదురు గాక.

అనుబంధములో పది లకారములకు పరస్మైపద, ఆత్మనే పదలో ఏర్పడిన రూపముల పట్టి ఇవ్వబడినది.

14. వర్తమానకాల [లట్ కు] చేరిన ప్రత్యయములు లోగడ చెప్పబడియున్నవి. కడమ లకారములలో గూడ చిన్నమార్పులతో అవే ప్రత్యయములు ధాతువునకు చేరును. కాబట్టి క్రియయొక్క పురుష, వచనము గుర్తించుట కష్టముగాదు.

ఆ మార్పులేమిటో పరిశీలించుటకై అనుబంధములో ప్రత్యయముల విడదీసి పట్టి ఈయబడినది. ఆరు లకారములకు అక్కడక్కడ మారిన అక్షరముల గుర్తించవచ్చును. కడమ నాలుగు లకారములు ధాతువుకు ప్రత్యయమునకు మధ్య కొన్ని అక్షరములు చేరుటచే ఏర్పడినవి.

నాలుగు లకారములలో మాత్రమే మూలములైన ధాతువులు కొద్ది మార్పులు చెంది ప్రత్యయముల చేర్చుకొనును, దీనినే వికరణ మందురు. వీటిని సార్వధాతుకము లందురు. అవి 1. వర్తమాన Present లట్ 2. అనద్యతన, భూత లఙ్ Imperfect - 3. లోట్ Imperative 4, లిఙ్ Potential. కడమ లకారము లలో ధాతువునకే ప్రత్యయములు కలుపబడును, వీటిని ఆర్ధధాతుకము లందురు.

కొన్ని ధాతువులకు మొదటి హల్లు, అచ్చుతోసహా, ద్విరుక్త మగును. (Reduplicate అగును) అనుబంధములో వీటి వివ రము తెలుపబడినది.

కాలము, అర్థకముల ఉపయోగించిన వివరములున్న అను బంధములో చెప్పబడినవి.

15. సకర్మక క్రియలు అకర్మక క్రియలు అని రెండువిధములు. ద్వికర్మకములని కొన్ని క్రియలకు రెండు కర్మలు ఉంటవచ్చును.

1 కర్తరి ప్రయోగము, 2 కర్మణి ప్రయోగము, 3 భావే ప్రయోగము. Voices : Active, passive and Impersonal.

ఉ; 1. రామః సత్యం భాషతే రాముడు సత్యమును చెప్పెను
2. సత్యం రామేణ భాష్యతే సత్యము రామునిచేత చెప్పబడుచున్నది.
3, రామేణ గమ్యతే. రాముడు పోవును

సకర్మక క్రియలు కర్తరి - కర్మణి ప్రయోగములందు వాడబడును.

అన్ని ధాతువులు కర్మణి ప్రయోగములో ఆత్మనే పదప్రత్యయముల ధరించును

16. ఏర్పడిన క్రియలు Derivative v erbs. ఇవి నాలుగు విధములు - నూతన ప్రత్యయాంతధాతువు [basis] ఏర్పడిన తరువాత సాధారణ ప్రత్యయముల గ్రహించును.

1. ణిజంతములు - Casuals ప్రేరణార్థకములు- పనిని చేయించుటను తెలుపును. ధాతువునకు 'య' కారము చేర్చుటచే రూపొందును.

గమ్- గమయతి, బోధ్- బోధయతే తెలుపబడుచున్నది,

2. సన్నంతములు - Desideratives - పనిచేయు కోరికను తెలుపును.

పఠ్- పిపఠిష్యతి - చదువకోరుచున్నాడు.

3. యజంతములు- Frequentitives మరల మరల నిరంతరము, జరుగు పనిని తెలుపును.
దహ్-దదహ్యతే, మండుచూ వున్నది.
జ్ఞా- జి జ్ఞాయతే తెలుచుకొనుచూ యున్నాడు
4. నామ క్రియలు— Nominal verbs నామవాచకమునకు 'య' చేర్చుటచే క్రియ ఏర్పడును.
పుత్ర + య — పుత్రీయతి - పుత్రుని గోరుచున్నాడు.

ధాతువుల నుండియే నామవాచకములు, విశేషణములు, అవ్యయములు ఏర్పడి భాషను విస్తరింప చేసినవి.వీటిని కృదంతములందురు.

ఆ పదము లన్నియు ధాతువుయొక్క అర్థమునకు సమీప సంబంధము కలిగి యుండుటచే ఆపదముల అర్థము చేసికొని గుర్తించుకొనుట సులభము.

17 ధాతుజన్య నామవాచకములు
ఉదా: కృ- కారః, కర్తృ, కార్యః మొదలగునవి

అనుబంధములో సామాన్యముగ వచ్చు .ధాతువులు వాటి అర్థము ఈయబడినవి.

18. ధాతు జన్య విశేషణములు Participles

1 Present Active participles
వర్తమాన క్రియను సూచించుటకు ధాతువు చివరన 'అత్' చేరును. ఉ- గచ్ఛత్ ధావత్ ఖాదత్ మొదలైనవి.
పోవుచున్న, పరుగెత్తుచున్న, తినుచున్న
కృ= చేయు - చకృవత్ = చేయునట్టి
దృశ్ =చూచుట దదృశ్వస్= చూచునట్టి
దా = ఇచ్చు- దదత్ = ఇచ్చునట్టి.

2 **Present passive- Participle** వర్తమాన కర్మణి

ఉ: దద్యత్ = ఇవ్వబడు. పచ్యత్ = వంటబడు.

3· **Past Active participle·**

భూ= ఉండు. భూత= ఉన్న భూతవత్ = ఉండినట్టి

కృ= చేయు కృత = చేసిన కృతవత్ = చేసినట్టి

ఛిద్ - కోయు ఛిన్న-కోసిన, భిన్నవత్ - కోయబడిఉన్నట్టి

4· **Past passive participle.**

స్నా= స్నానముచేయు స్నాత = స్నానము చేయించిన

శ్రి= ఆశ్రయించు శ్రిత = ఆశ్రయింపబడిన

శ్రు= విను శ్రుత= వినబడిన శంక్ = సంధేహించు

శంకిత శంకించబడిన

3 **Participles of future Active & Passive**

దా - ఇచ్చు దాస్యత్ - దాస్యమాన, దాయిష్యమాణ

భూ- ఉండు భవిష్యత్ - భవిష్యమాణ.

చుర్ - దొంగిలించు చోరఇష్యత్ - చోరమాణ,

చోరిష్యమాణ

4. **Potential particls Active & passive.**

దా - . ఇచ్చు. దాతవ్య, దానీయ.

శ్రు - విను శ్రోతవ్య, శ్రవణీయ

కథ - చెప్పు, కథనీయ

భృ - భరించు. భార్య

19. ధాతుజన్య అవ్యయములు.

i ధాతువుకు క్త్వా చేర్చిన అసమాపక క్రియయగును.

భుక్త్వా. జ్ఞాత్వా, కృత్వా. భుజించి తెలిసికొని చేసి

ii య చేర్చుటచేకూడ ఏర్పడును.

ఉ- ఆ+దా+య=ఆదాయ పరి+త్యజ్+య-పరిత్యజ్య.

iii ధాతువునకు అమ్ చేర్చుటచే అవ్యయ మగును.

ఉ- దా-దాయమ్ =ఇచ్చుట ఛేద్-ఛేద ౯
గమమ్; చక్రబంధం; ఊర్ధ్వశేషం.

iV తుమున్నంతములు

ఉ కర్తుం, భవితుం, గంతుం.
చేయుటకు. అగుటకు. పోవుటకు.

## 20. ఉపసర్గలు ;

ధాతువునకు ముందు కొన్ని అక్షరములు [Prefixes] చేరి దాని అర్థములు పలువిధములుగా మార్చును. ఈ ప్రకారము అనేక నూతన ధాతువులు ఏర్పడుచున్నవి.
ఆ. సం, నిర్, ఉప, అధి. మొదలగునవి ఉపసర్గలు.

ఉ- గమ్=పోవుట ఆగమ్=వచ్చుట సంగమ్=కలియుట నిర్గమ్=తిరిగి వచ్చుట ఉపగమ్=దగ్గరచేరుట అధిగమ్=తెలిసికొనుట;- మొ॥ ఉపసర్గల జాబితా అనుబంధములో యివ్వబడినది.

## 21. అవ్యయములు

వాక్యములోని పదములను భాగములను సమన్వయ పరచుటకు ఇవి సహాయపడును.

i ఇవి ప్రతి పదోక్తములు, లాక్షణికములు అని రెండు విధములు. పూర్వం నుండి సహజముగా ఉన్నవి ప్రతి పదోక్తములు. ధాతువుల నుండి ఏర్పడినవి లాక్షణికములు.

ii అన్ని అవ్యయములను 5 విధములుగా వర్గీకరింపవచ్చును.

1. సాధారణమైనవి- Adverbs
2. ఉపసర్గలు - Prefixes
3. కలుపునవి - Conjunctions
4. ఆశ్చర్యమును తెలుపునవి - interjections
5. నిర్దేశించునవి Particles

అనుబంధములో కొన్ని అవ్యయముల పట్టీ యివ్వబడినది.

22. వాక్యములోని వివిధ పద నిర్మాణము, పదముల కలయిక, సమాసములు సంధిసూత్రముల ద్వారా ఏర్పడుచున్నవి.

i స్వరసంధి-అచ్చులతో అచ్చులు కలియుట, గుణసంధి, వృద్ధిసంధి సవర్ణదీర్ఘసంధి మొదలైనవి.

ii పదముల చివర నున్న హల్లులతో అచ్చులుగాని హల్లులుగాని కలియుట హల్సంధి తెలుపును.

iii పదము చివర ఉన్న 'స్' ష, ర, కారములు తరువాత వచ్చు అక్షరములబట్టి 'ః' విసర్గగామారుట విసర్గసంధి అగును. సంధులు కొంత వరకు అనుబంధములో చెప్పబడినవి.

23. కొన్ని పదములు చేర్చి ఏక పదముగా వాక్యములలో ఉపయోగించిన సమాసమందురు. అప్పుడు మధ్యపదములకు ఉండవలసిన ప్రత్యయములు లోపించి చివరిపదమునకే విభక్తిప్రత్యయములనుచేయును. మధ్యపదములకు కూడా ప్రత్యయములను తిరిగి చేర్చి పూర్ణరూపము చెప్పినప్పుడు 'విగ్రహము' అందురు.

తత్పురుష, కర్మధారయము, ద్విగు, బహువ్రీహి, అవ్యయీ భావము, ద్వంద్వము, మొదలగు సమాసములు అనుబంధములో వివరించబడినవి.

24. అలంకారములు. ఇవి వాక్యానికి అందాన్ని గాంభీర్యాన్ని ధ్వనిని కల్పిస్తాయి. ఉపమ, రూపకము, ఉత్ప్రేక్ష, వ్యాజస్తుతి- మొదలగు అలంకారముల సరళి తెలిసికొనుట మంచిది. ఛందస్సు కూడా అర్థము చేసికొనుటకు సహకరించును.

25. వాక్యంలోని పదములన్నియు అన్యోన్య సంబంధము కలిగి ఉంటవి. 1. క్రియ కర్తతోను 2. విశేషణములు, విశేష్యములతోను సంబంధము కలిగివుండును.

i క్రియకు కర్తకు గల సంబంధమునే కారకము అంటారు. ఇది ఏడు విభక్తుల ద్వారా ఏర్పరచ బడినందున మొదటనే విభక్తి గుర్తింపు విధానము చెప్పబడినది. 1 కర్త, 2 కర్మ, 3 కరణ 4 సంప్రదాన, 5 అపాదాన, 6 సంబంధ, 7 అధికరణములు. గమనించవలెను.

సంస్కృత వాక్యములో క్రియను గుర్తించి కః ఎవరు? అని ప్రశ్నించుకుంటే కర్త వచ్చును. కం ఎవని? అంటే కర్మపదము తెలియును. అలాగే కేన-ఎవనిచేత, కస్మై = ఎవని కొరకు, కస్మాత్ =ఎవనినుండి, కస్య=ఎవనియొక్క, కస్మిన్=ఎవనియందు అను ప్రశ్నలద్వారా క్రియతో వివిధ పదములకు గల సంబంధము తెలియబడును. దీనినే ,ఆకాంక్ష' అందురు.

ii విశేష్య విశేషణ సంబంధము లోగడ చెప్పబడినది.

iii సంబంధ సర్వనామములు అవ్యయములు వాక్యభాగముల కలుపును. యత్-తత్; యదా-తదా మొదలైనవి.

Vi సంస్కృత వాక్యాలలో పూర్ణరూపమున క్రియల వాడకం చాల తక్కువ. సాధారణముగా క్రియలు చేసే పని అంతయు విశేషణములు, వాటిని చెందని అవ్యయములు, నిర్వహిస్తూ ఉండుటచే భాష నేర్చుకొనుటలో క్రియారూపనిర్ధారణకైన శ్రమ చాల తగ్గును.

26. వాక్యములో కర్త ప్రథమావిభక్తి, కర్మ ద్వితీయవిభక్తిలోను ఉంటవి. క్రియ, అకర్మకము ద్వికర్మకముగా వచ్చును.

ఉ- సః గ్రంథం పఠతి. సః గచ్ఛతి. సః రామం పుస్తకం యాచతి.

ii కర్మణ్యర్థకములో సాధారణముగా కర్త్రర్థకములోని ద్వితీయ విభక్తిలోనున్న కర్మ, ప్రథమావిభక్తి లోనికివచ్చి కర్తగా ఉండును. లోగడ కర్తగా వున్నది తృతీయ విభక్తి లోనికి పోవును. కర్మణ్యర్థమున క్రియ ఎప్పుడు ఆత్మనేపద ప్రత్యయములనే ధరించును.

ఉ- తేన గ్రంథః పఠ్యతే.

iii వాక్యములో పూర్వభాగము ఉత్తరభాగముతో సంబంధము కలిగి వుండును.

ఉ- యస్యాస్తి విత్తం- స నరః, కులీనః - ఎవనికి ధనమున్న అతడే గొప్పమనిషి యత్-తత్- అలాంటి సంబంధముల తెలుపును.

27. i వాక్యములో తర తమ భావముల తెలుపుటకు ప్రాతిపదికలకు ఈయః ఇష్ట-తర, తమ, ప్రత్యయములు చేర్చబడును

ఉ- లఘు - లఘుతర - లఘుతమ
లఘు - లఘీయః లఘిష్ఠ
పటు - పటీయః - పటిష్ఠ
మతిమత్ - మతీయః - మతిష్ఠ

ii క్రియలలోకూడ ఇవిచేరి అవ్యయములగు చుండును
ఉ। పచతి - పచతి తరాం - పచతి తమాం

iii అతిశయముగా చెప్పుటకు రెండు విధములైన ప్రత్యయము లున్ను చేరుట కలదు.

శ్రేష్ఠ - శ్రేష్ఠతర - శ్రేష్ఠతమ
పాపీయ - పాపీయస్తర - పాపీయస్తమ

iv వర, ప్రవరలు గూడ తర తమ భావముల తెల్పును.
ఉ- ముని - ముని వర - ముని ప్రవర -

28. శ్లోకమునుగాని వాక్యమునుగాని అర్థము చేసికొన దలచినపుడు పద విభజనచేసి, ఖండములను అన్వయక్రమమున పెట్టవలెను: ప్రతి పదార్థము తెలిసికొని అన్నిటిని చేర్చిన దండాన్వయ మగును. సారాంశమును క్లుప్తముగా చెప్పిన తాత్పర్య మందురు. సంస్కృత సూత్ర గ్రంథముల గ్రహించుటకు భాష్యములో చెప్పబడిన వాక్యములను గూడా పరిశీలించ వలెను.

29. కోరిన గ్రంథమును, అనగా, ఉపనిషత్తులు శ్రవ్య దృశ్య కావ్యములు, శాస్త్రములు, పురాణాదులలో వేటిని గాని ఎన్నుకొని గురుముఖతః ఒకసారి భావమును చెప్పించుకొనినచో సాహిత్య మంతయు సులభమై జ్ఞాపకము పెట్టుకొనుటకు వీలగును.

30. సకల విద్యలలో సారము అనుభవ పక్వుడైన సమకాలిక గురుని వాక్యమే. అట్టి సద్గురునకు నమస్కారము.

తమసో మా జ్యోతిర్గమయ
మృత్యోర్మా అమృతం గమయ!!

ఓం తత్సత్

**R S**

# సంస్కృత భాష

- ప్రాతిపదికలు [Basic words]
  - నామవాచకములు — Nouns.
  - సర్వనామములు — Pronouns
  - విశేషణములు — Adjectives
- ధాతువులు [Basic verb Roots]
- అవ్యయములు — Indeclenables

| అంతములు Endings | లింగములు Gender | వచనము Number | విభక్తులు | | Cases | తెలుగు ప్రత్యయములు Telugu Termination | సంస్కృత ప్రత్యయములు ఏ | ద్వి | బ |
|---|---|---|---|---|---|---|---|---|---|
| అజంత | పుంలింగము | ఏక | ప్రథమ | కర్త | Nominative | డు. ము. వు. లు. | స్ | ఔ | అః |
| ములు | | | సంబోధన | హేవ్యయ | Vocative | ఓ. ఓయి. ఓరి. ఓసి. | | ఔ | అః |
| | | | ద్వితీయ | కర్మ | Accusative | ని. ను. ల. కూర్చి గురించి | అం | ఔ | అః |
| | స్త్రీ లింగం | ద్వి | తృతీయ | కరణ | Instrumental | చేత, చే, తోడ, తో | ఆ | భ్యాం | భిః |
| | | | చతుర్థి | ఉపాదాన | Dative | కై. కొరకు | ఏ | భ్యాం | భ్యః |
| | | | పంచమి | అపాదాన | oblative | పట్టి వలనకంటె | అః | భ్యాం | భ్యః |
| హలంత | నపుంసక | | షష్ఠి | సంబంధ | Genetive | కిన్, యొక్క, లో లోపల | అః | ఓః | ఆమ్ |
| ములు | లింగము | బ | సప్తమి | అధికరణ | Locative | అందు. ఇందు. న | ఇ | ఓః | సు |

ఉపసర్గ - ధాతువు - ప్రత్యయము = క్రియ

ఉత్తమపురుష | మధ్యమపురుష | ప్రథమపురుష

ఏకవచనము | ద్వివచనము | బహువచనము

| పద | వికరణములు Conjugations | లక్షణములు Indicators | | లకారములు Tenses & Moods. | | | జన్యధాతువులు Derivatives. | ప్రయోగము Voices |
|---|---|---|---|---|---|---|---|---|
| పరస్మై | 1 భ్వాదులు | అ | Base unchange-ble | వర్తమాన | లట్ | I Present | ణిజంతములు | కర్తరి |
| పద | 2 అదాదులు | Direct | | భూత 1 | లఙ్ | II Imperfect | Casuals | ప్రయోగము |
| | 3 జుహోత్యాదులు | Reduplica-tion | 1, 4, 6, 10 | భూత 2 | లుఙ్ | III Aorist | | Activevoice |
| ఆత్మనే | 4 దివాదులు | య | Base | భూత 3 | లిట్ | IV Perfect | సన్నంతములు | |
| పద | 5 స్వాదులు | ను | changeble 2,3,5,7,8,9 | భవిషత్ 1 | లుట్ | V Future 1 | Desiderative | కర్మణి |
| | 6 తుదాదులు | అ | | భవిషత్ 2 | లృట్ | VI Future 2 | | ప్రయోగము |
| ఉభయ | 7 రుధాదులు | న | సార్వ | సాంకేతిక | లృఙ్ | VII Conditional | యఙంతములు | Passive |
| పద | 8 తనాదులు | ఉ | ధాతుకము | ఆజ్ఞ | లోట్ | VIII Imperetive | Frequentative | |
| | 9 క్రాదులు | నా | I, II, VIII, IX | విధి | లిఙ్ | IX Potential | | భావే |
| | 10 చురాదులు | అయ | ఆర్ధధాతుక | ఆశీ | లిఙ్ | X Benedictive | నామధాతువులు | ప్రయోగము |
| | | | మిగతవి | | లేట్ | [వేదములో] | Denominative | Inpersonal |

## ప్రాతిపదికలు — అవ్యయములు

**సర్వనామములు** | **విశేషణములు** (Declenable Paticiples) | **అవ్యయములు**: ప్రతిపదోక్తములు, లాక్షణికములు (అవ్యయభవ | కృదంత | తద్ధిత)

### సర్వనామములు

- Personal — అస్మత్, యుష్మత్
- Demonstative — తత్, ఏత్
- Relative — యత్, తత్
- Interrugative — కిం
- Reflexive — ఆత్మన:
- Indefinite — కశ్చిత్, కశ్చన
- Correlative — తావత్, తాదృశ్, ఈదృశ్
- Reciprocal — అన్యోన్య, ఇతరేతర
- Possessive — మదీయ, ద్వదీయ
- Pronominal Adjective — అన్య, అన్యతమ, ఏకతమ
- Pronominal Adverbs — అస్, హా, ఇదానీమ్

### Declenable Paticiples

- Present — పచన్. పఠత్, కుర్వత్, బుధ్యమాన
- Perfect — ఈయివస్,
- Past. Passive — స్నాత, శ్రిత, క్షుబ్ధ
- Past Active — భూతవత్, కృతవత్
- Future Active — దాస్యత్
- do Active — చరిష్యమాణ
- Potential — దాతవ్య, దానీయ

### అవ్యయములు

- Prepositions — ఉపసర్గలు
  అధి, అను, అవ, ని, మొదలైనవి
- Adverbs, — సాధారణమైనవి
  నామవాచకముల, సర్వనామముల, సంఖ్యలనుండిపుట్టును, అకస్మాత్, కదా తదా, మొదలైన, సకృత్, ద్విః, చతుః, ఏకదా, ఏకశః.
- Particles — నిర్దేశించునవి
  కిల, ఖలు, తు, ను, వై, హి.
- Conjections — కలుపునవి
  అథ, ఉత, చ, కించ, వా.
- Interjections — ఆశ్చర్యార్థకములు
  బత, హా, అరే, రే, స్వాహా

Rs.

## ద్వితీయ భాగము.

## సంస్కృతము-వ్యావహారిక భాష



సంస్కృతము అతికఠినమైనదనే అపోహను ప్రజల మనసుల నుండి తొలిగించ వలసియున్నది. ఈ దిగువ సూచించిన పద్ధతిలో వ్యాకరణ నియమముల కొన్నిటిని తగ్గించినచో, సంస్కృతములో ధారాళముగా మాట్లాడుటకును, లోకవ్యవహారములకును, సౌకర్య మేర్పడును.

1. ద్వివచనములు అనుజంటను తెలుపు పదములు ప్రాచీన భాషయైన సంస్కృతము లోనేగలవు. వాడుకలో వీటిని తగ్గించినచో నామ వాచక సర్వనామ విశేషణములకు, ఏడు విభక్తులలో ఏకవచన బహు వచన రూపములు మాత్రమే నిలుచును. భాష చాలా తేలికబడును.
2. ఇందుచే క్రియాప్రకరణలో గూడ ద్వివచనముతో అవసర ముండదు. ఉత్తమ మధ్యమ ప్రథమ పురుషలలో, పరస్మైపదలో ఏకవచన బహువచన రూపములు, ఆరు మాత్రమే నిలుచును.

3. పరస్మైపద ప్రత్యయములు మాత్రమే ధాతువులకు చేర్చవచ్చును ఆత్మనేపద ప్రత్యయములు కర్మణ్యర్థకమునకు వాడుకొన వచ్చును.

4. పది వికరణములలో, 1, 2. 4, 10 మాత్రమే వాడుకొన వచ్చును.

5. వర్తమాన, భవిష్యత్తు, భూతకాలములను లట్, లఙ్, ల్రుట్ మాత్రమే వాడుకోవచ్చును. వర్తమాన ప్రత్యయములకు -ష్య- -స్య- చేర్చిన భవిష్యత్కాల మగును. దీనినే ఆశీర్వచనమునకు విధి ఆశీర్లింగ్ ఉపయోగించ వచ్చును. భూతకాల ప్రత్యయము వెనుక -ష- చేర్చినచో -ల్రుఙ్- Conditional సంకేతఅర్థకము.

అగును. Imperetive potential Moods (లోట్ లింజ్) పరస్మైపద ప్రత్యయములను అవసరమునుబట్టి వాడుకొనవచ్చును.

6. క్రియల పూర్ణరూపమునకు మారుగా వాక్యములో అవ్యయములు, తుమున్నంతములు క్త్వార్థకములు, క్రియాజన్య విశేషణములు (Present & Past Participles) వాడుకొన వచ్చును. -స్మ, మొదలగునవి క్రియలుచేయు పనులు నిర్వర్తించును.

7. విశేషణము లన్నిటికిని విభక్తిప్రత్యయముల చేర్చపనిలేదు. సామీప్యముబట్టి, విశేష్యమును వర్ణించు కొనవచ్చును.

8. పద స్వరూపముబట్టి సంస్కృతములో లింగ విచక్షణ చేయుట మానివేసి అన్ని భాషలలో వలెనే సహజమైన పద్ధతి అనుసరించిన చాలును.

9. సంభాషణలో సంధిసూత్రములు, సమాసములు ఉపయోగింప పనిలేదు. అవసర మున్నంతవరకు రచనల యందు వాడుకొన వచ్చును.

10. సంస్కృత పదములు చాలావరకు ధాతుజన్యములు. భారతీయ కళలు, శాస్త్రవిజ్ఞానము సంస్కృతభాషయందు భద్రపరచబడి యున్నది. మాతృభాషయైన సంస్కృతమునుండి దేశీయభాషలు ఉద్భవించి అందము పుష్టిచేకూరు కొన్నవి. కాన.భారతదేశ సమైక్యతకు, సంస్కృత భాష సామాన్యభాషగా ఉండుటకు తగియున్నది. శాస్త్రి పురోభివృద్ధికి తోడ్పడి, ప్రపంచజాతుల మన్నన పొందుటకు సంస్కృతమును జాతీయ వాడుకభాషగా రూపొందించుట అవసరము.

N. B. అనుబంధములో పై విషయములు గమనించి మిన హాయించిన చాలును.

అనుబంధములను A B C D E F G H అను వరసలో గుర్తు పెట్టుకొన గోర్తాను.

ఓం తత్సత్

# హలంత శబ్దములు

| ప్రథమ-సం. ప్ర | ద్వితీయ | తృతీయ | చతుర్థి | పంచమి | షష్ఠి | సప్తమి |
|---|---|---|---|---|---|---|
| సు | అం | ఆ | ఏ | అః | అః | ఇ |
| ఔ | ఔ | భ్యామ్ | భ్యామ్ | భ్యామ్ | ఓః | ఓః |
| అః | అః | భిః | భ్యః | భ్యః | ఆమ్ | సు |

చకారాంతములు. పుం. జలముచ్ = మేఘము. స్త్రీ త్వచ్ = చర్మము. న. పుం. సువాచ్ = బాగ పలుకునది.

| ప్రథమ-సం. ప్ర | ద్వితీయ | తృతీయ | చతుర్థి | పంచమి | షష్ఠి | సప్తమి |
|---|---|---|---|---|---|---|
| జలముక్ | జలముచం | జలముచా | జలముచే | జలముచః | జలముచః | జలముచి |
| జలముచౌ | జలముచౌ | జలముగ్భ్యామ్ | జలముగ్భ్యామ్ | జలముగ్భ్యామ్ | జలముచోః | రలముచోః |
| జలముచః | జలముచః | జలముగ్భిః | జలముగ్భ్యః | జలముగ్భ్యః | జలముచాం | జలముక్షు |

| ప్రథమ-సం. ప్ర | ద్వితీయ | తృతీయ | చతుర్థి | పంచమి | షష్ఠి | సప్తమి |
|---|---|---|---|---|---|---|
| త్వక్ | త్వచం | త్వచా | త్వచే | త్వచః | త్వచః | త్వచి |
| త్వచౌ | త్వచౌ | త్వగ్భ్యామ్ | త్వగ్భ్యామ్ | త్వగ్భ్యామ్ | త్వచోః | త్వచోః |
| త్వచః | త్వచః | త్వగ్భిః | త్వగ్భ్యః | త్వగ్భ్యః | త్వచామ్ | త్వక్షు |

| ప్రథమ-సం. ప్ర | ద్వితీయ | తృతీయ | చతుర్థి | పంచమి | షష్ఠి | సప్తమి |
|---|---|---|---|---|---|---|
| సువాక్ | సువాక్ | సువాచా | సువాచే | సువాచః | సువాచః | సువాచి |
| సువాచీ | సువాచీ | సువాగ్భ్యామ్ | సువాగ్భ్యామ్ | సువాగ్భ్యామ్ | సువాచోః | సువాచోః |
| సువాంచి | సువాంచి | సువాగ్భిః | సువాగ్భ్యః | సువాగ్భ్యః | సువాచాం | సువాక్షు |

జ కారాంతకములు పుం. భిషజ్.=వైద్యుడు. స్త్రీ. స్రజ్=దండ. న. పుం-అసృజ్=నెత్తురు

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| భిషక్ | భిషజం | భిషజా | భిషజే | భిషజః | భిషజః | భిషజి |
| భిషజౌ | భిషజౌ | భిషగ్భ్యామ్ | భిషగ్భ్యామ్ | భిషగ్భ్యామ్ | షభిజోః | భిషజోః |
| భిషజః | భిషజః | భిషగ్భిః | భిషగ్భ్యః | భిషగ్భ్యః | భిషజామ్ | భిషక్షు |
| స్రక్ | స్రజమ్ | స్రజా | స్రజే | స్రజః | స్రజః | స్రజి |
| స్రజౌ | స్రజౌ | స్రగ్భ్యామ్ | స్రగ్భ్యామ్ | స్రగ్భ్యామ్ | స్రజోః | స్రజోః |
| స్రజః | స్రజః | స్రగ్భిః | స్రగ్భ్యః | స్రగ్భ్యః | స్రజామ్ | స్రక్షు |
| అసృక్ | అసృక్ | అసృజా | అసృజే | అసృజః | అసృజః | అసృజి |
| అసృజీ | అసృజీ | అసృగ్భ్యామ్ | అసృగ్భ్యామ్ | అసృగ్భ్యామ్ | అసృజోః | అసృజోః |
| అసృంజీ | అసృంజి | అసృగ్భిః | అసృగ్భ్యః | అసృగ్భ్యః | అసృజామ్ | అసృక్షు |

తకారాంతకములు. పుం: మరుత్=గాలి స్త్రీ. హరిత్ = న. పుం-యకృత్=మాంసము.

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| మరుత్ | మరుతం | మరుతా | మరుతే | మరుతః | మరుతః | మరుతి |
| మరుతౌ | మరుతౌ | మరుద్భ్యామ్ | మరుద్భ్యామ్ | మరుద్భ్యామ్ | మరుతోః | మరుతోః |
| మరుతః | మరుతః | మరుద్భిః | మరుద్భ్యః | మరుద్భ్యః | మరుతాం | మరుత్సు |

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| హరిత్ | హరితం | హరితా | హరితే | హరితః | హరితః | హరితి |
| హరితౌ | హరితౌ | హరిద్భ్యామ్ | హరిద్భ్యామ్ | హరిద్భ్యామ్ | హరితోః | హరితోః |
| హరితః | హరితః | హరిద్భిః | హరిద్భ్యః | హరిద్భ్యః | హరితాం | హరిత్సు |

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| యకృత్ | యకృత్ | యకృతా | యకృతే | యకృతః | యకృతః | యకృతి |
| యకృతీ | యకృతీ | యకృద్భ్యామ్ | యకృద్భ్యామ్ | యకృద్భ్యామ్ | యకృతోః | యకృతోః |
| యకృంతి | యకృంతీ | యతృద్భిః | యకృద్భ్యః | యకృద్భ్యః | యకృతాం | యకృత్సు |

ద కారాంతకములు. పుం: దివిషద్=దేవత; స్త్రీ-మర్మవిద్=మర్మము తెలిసినది; న. పుం-హృద్=హృదయము.

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| దివిషత్ | దివిషదమ్ | దివిషదా | దివిషదే | దివిషదః | దివిషదః | దివిషది |
| దివిషదౌ | దివిషదౌ | దివిద్భ్యామ్ | దివిషద్భ్యామ్ | దివిషద్భ్యామ్ | దినిషదోః | దివిషదోః |
| దివిషదః | దివిషదః | దివిషద్భ్యః | దివిషద్భ్యః | దివిషద్భ్యః | దివిషదామ్ | దివిషత్సు |

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| మర్మవిత్ | మర్మవిదమ్ | మర్మవిదా | మర్మవిదే | మర్మవిదః | మర్మవిదః | మర్మవిది |
| మర్మవిదౌ | మర్మవిదా | మర్మవిద్భ్యామ్ | మర్మవిద్భ్యామ్ | మర్మవిద్భ్యామ్ | మర్మవిదోః | మర్మవిదోః |
| మర్మవిదః | మర్మవిదః | మర్మవిద్భిః | మర్మవిద్భ్యః | మర్మవిద్భ్యః | మర్మవిదాం | మర్మవిత్సు |

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| హృత్ | హృత్ | హృదా | హృదే | హృదః | హృదః | హృది |
| హృదీ | హృదీ | హృద్భ్యామ్ | హృద్భ్యామ్ | హృద్భ్యామ్ | హృదోః | హృదోః |
| హృంది | హృంది | హృద్భిః | హృద్భ్యః | హాద్భ్యః | హృదాం | హృత్సు |

ధ కారాంతకములు పుం. బుధ్=తెలిసినవాడు స్త్రీ. క్షుధ్=ఆకలి. న. పుం-విస్రబ్ధః

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| బుత్ | బుధమ్ | బుధా | బుధే | బుధః | బుధః | బుధి |
| బుధౌ | బుధౌ | భుద్భ్యామ్ | భుద్భ్యామ్ | భుద్భ్యామ్ | బుధోః | బుధోః |
| బుధః | బుధః | భుద్భిః | భుద్భ్యః | సుధ్భ్యః | బుధామ్ | భుత్సు |
| క్షుత్ | క్షుధమ్ | క్షుధా | క్షుధే | క్షుధః | క్షుధః | క్షుధి |
| క్షుధౌ | క్షుధౌ | క్షుద్భ్యామ్ | క్షుద్భ్యామ్ | క్షుద్భ్యామ్ | క్షుధోః | క్షుధోః |
| క్షుధః | క్షుధః | క్షుద్భిః | క్షుద్భ్యః | క్షుద్భ్యః | క్షుధామ్ | క్షుత్సు |

నకారాంతములు. పుం. ఆత్మన్=తాను; స్త్రీ సీమన్=దేశము; న. పుం. గుణిన్=గుణముగలది

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| ఆత్మా-ఆత్మన్ | ఆత్మానమ్ | ఆత్మనా | ఆత్మనే | ఆత్మనః | ఆత్మనః | ఆత్మని |
| ఆత్మానౌ | ఆత్మానౌ | ఆత్మభ్యామ్ | ఆత్మభ్యామ్ | ఆత్మభ్యామ్ | ఆత్మనోః | ఆత్మనోః |
| ఆత్మానః | ఆత్మానః | ఆత్మభిః | ఆత్మభ్యః | ఆత్మభ్యః | ఆత్మనామ్ | ఆత్మసు |

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| సీమా-సీమన్ | సీమానమ్ | సీమ్నా | సీమ్నే | సీమ్నః | సీమ్నః | సీమని |
| సీమానౌ | సీమానౌ | సీమభ్యామ్ | సీమభ్యామ్ | సీమభ్యామ్ | సీమనోః | సీమనోః |
| సీమానః | సీమ్నః | సీమభిః | సీమభ్యః | సీమభ్యః | సీమ్నామ్ | సీమసు |

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| గుణి గుణిన్ | గుణి | గుణినా | గుణినే | గుణినః | గుణినః | గుణిని |
| గుణినీ | గుణినీ | గుణిభ్యామ్ | గుణిభ్యామ్ | గుణిభ్యామ్ | గుణినోః | గుణినోః |
| గుణీని | గుణీని | గుణిభిః | గుణిభ్యః | గుణిభ్యః | గుణినామ్ | గుణిషు |

శ కారాంతములు. పుం-విట్=మనుష్యుడు; స్త్రీ దిక్=దిక్కు; న. పుం-తాదృక్=అట్టిది

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| విట్ | విశమ్ | విశా | విశే | విశః | విశః | విశి |
| విశౌ | విశౌ | విడ్భ్యామ్ | విడ్భ్యామ్ | విడ్భ్యామ్ | విశోః | విశోః |
| విశః | విశః | విడ్భిః | విడ్భ్యః | విడ్భ్యః | విశాం | విట్సు |

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| దిక్ | దిశం | దిశా | దిశే | దిశః | దిశః | దిశి |
| దిశౌ | దిశౌ | దిగ్భ్యామ్ | దిగ్భ్యామ్ | దిగ్భ్యామ్ | దిశోః | దిశోః |
| దిశః | దిశః | దిగ్భిః | దిగ్భ్యః | దిగ్భ్యః | దిశాం | దిట్సు |

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| తాదృక్ | తాదృక్ | తాదృశా | తాదృశే | తాదృశః | తాదృశః | తాదృశి |
| తాదృశీ | తాదృశీ | తాదృగ్భ్యామ్ | తాదృగ్భ్యామ్ | తాదృగ్భ్యామ్ | తాదృశోః | తాదృశోః |
| తాదృంశి | తాదృంశి | తాదృగ్భిః | తాదృగ్భ్యః | తాదృగ్భ్యః | తాదృశామ్ | తాదృక్షు |

ష కారాంతకములు పుం. ద్విష్=     స్త్రీ. సజుష్=పొందినది     న. పుం-సితత్విష్

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| ద్విట్ | ద్విషమ్ | ద్విషా | ద్విషే | ద్విషః | ద్విషః | ద్విషి |
| ద్విషౌ | ద్విషౌ | ద్విడ్భ్యామ్ | ద్విడ్భ్యామ్ | ద్విడ్భ్యామ్ | ద్విషోః | ద్విషోః |
| ద్విషః | ద్విషః | ద్విడ్భిః | ద్విడ్భ్యః | ద్విడ్భ్యః | ద్విషామ్ | ద్విట్సు |
| సజూః | సజుషమ్ | సజుషా | సజుషే | సజుషః | సజుషః | సజుషి |
| సజుషౌ | సజుషౌ | సజూర్భ్యామ్ | సజూర్భ్యామ్ | సజూర్భ్యామ్ | సజుషోః | సజుషోః |
| సజుషః | సజుషః | సజూర్భిః | సజూర్భ్యః | సజూర్భ్యః | సజుషాం | సజుష్షు |
| సితత్విట్ | సితత్విట్ | సితత్విషా | సితత్విషే | సితత్విషః | సితత్విషః | సితత్విషి |
| సితత్విషీ | సితత్విషీ | సితద్విడ్భ్యామ్ | సితద్విడ్భ్యామ్ | సితద్విడ్భ్యామ్ | సితత్విషోః | సితత్విషోః |
| సితత్వింషి | సితత్వింషి | సితద్విడ్భిః | సితద్విడ్భ్యః | సితద్విడ్భ్యః | సితత్విషాం | సితత్విట్సు |

స కారాంతములు. పుం: వేధస్=బ్రహ్మ; స్త్రీ-సుమనస్= ; న. పుం-మనస్=మనస్సు

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| వేధాః-వేధః | వేధసం | వేధసా | వేధసే | వేధసః | వేధసః | వేధసి |
| వేధసౌ | వేధసౌ | వేధోభ్యామ్ | వేధోభ్యామ్ | వేధోభ్యామ్ | వేధసోః | వేధసోః |
| వేధసః | వేధసః | వేధోభిః | వేధోభ్యః | వేధోభ్యః | వేధసాం | వేధస్సు |
| సుమనః | సుమనసం | సుమనసా | సుమనసే | సుమనసః | సుమనసః | సుమనసి |
| సుమనసౌ | సుమనసౌ | సుమనోభ్యామ్ | సుమనోభ్యామ్ | సుమనోభ్యామ్ | సుమనసోః | సుమనసోః |
| సుమనసః | సుమనసః | సుమనోభిః | సుమనోభ్యః | సుమనోభ్యః | సుమనసామ్ | సుమనస్సు |
| మనః | మనః | మనసా | మనసే | మనసః | మనసః | మనసి |
| మనసీ | మనసీ | మనోభ్యామ్ | మనోభ్యామ్ | మనోభ్యామ్ | మనసోః | మనసోః |
| మనాంసి | మనాంసి | మనోభిః | మనోభ్యః | మనోభ్యః | మదసాం | మనస్సు |

హ కారాంతకములు. పుం. లిహ్=ఆస్వాదించువాడు; స్త్రీ-ఉపానహ్=పాదుక్; న. పుం. లిహ్=ఆస్వాదించునది

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| లిట్ | లిహం | లిహా | లిహే | లిహః | లిహః | లిహి |
| లిహౌ | లిహౌ | లిడ్భ్యాం | లిడ్భ్యాం | లిడ్భ్యాం | లిహోః | లిహోః |
| లిహః | లిహః | లిడ్భిః | లిడ్భ్యః | లిడ్భ్యః | లిహాం | లిట్సు |

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| ఉపానత్ | ఉపానహం | ఉపానహా | ఉపానహే | ఉపానహః | ఉపానహః | ఉపానహి |
| ఉపానహౌ | ఉపానహౌ | ఉపానద్భ్యామ్ | ఉపానద్భ్యామ్ | ఉపానద్భ్యామ్ | ఉపానహోః | ఉపానహోః |
| ఉపానహః | ఉపానహః | ఉపానద్భిః | ఉపానద్భ్యః | ఉపానద్భ్యః | ఉపానహాం | ఉపానత్సు |
| లిట్ | లిట్ | లిహా | లిహే | లిహః | లిహః | లిహి |
| లిహీ | లిహీ | లిడ్భ్యామ్ | లిడ్భ్యామ్ | లిడ్భ్యామ్ | లిహోః | లిహోః |
| లింహి | లింహి | లిడ్భిః | లిడ్భ్యః | లిడ్భ్యః | లిహామ్ | లిట్సు |

లిజంతములు

ఇ కారాంతకములు పుం. హరిః=విష్ణువు; స్త్రీ. మతిః= న. పుం-వారి=నీరు

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| హరిః-హరే | హరిం | హరిణా | హరయే | హరేః | హరేః | హరౌ |
| హరీ | హరీ | హరిభ్యామ్ | హరిభ్యామ్ | హరిభ్యామ్ | హర్యోః | హర్యోః |
| హరయః | హరీన్ | హరిభిః | హరిభ్యః | హరిభ్యః | హరీణామ్ | హరిషు |
| మతిః | మతిం | మత్యా | మతయే | మత్యాః | మత్యాః | మత్యామ్ |
| మతీ | మతీ | మతిభ్యామ్ | మతిభ్యామ్ | మతిభ్యామ్ | మత్యోః | మత్యోః |
| మతయః | మతీః | మతిభిః | మతిభ్యః | మతిభ్యః | మతీనామ్ | మతిషు |

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| వారి | వారి | వారిణా | వారిణే | వారిణః | వారిణః | వారిణి |
| వారిణీ | వారిణీ | వారిభ్యామ్ | వారిభ్యామ్ | వారిభ్యామ్ | వారిణోః | వారిణోః |
| వారీణి | వారీణి | వారిభిః | వారిభ్యః | వారిభ్యః | వారీణామ్ | వారిషు |

ఈ కారాంతములు. పుం-సుధీ= స్త్రీ గారీ=పారతి; న. పుం-ప్రధీ=మిక్కిలి ధ్యానించువాడు

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| సుధీః | సుధియమ్ | సుధియా | సుధియే | సుధియః | సుధియః | సుధియి |
| సుధియౌ | సుధియౌ | సుధీభ్యామ్ | సుధీభ్యామ్ | సుధీభ్యామ్ | సుధియోః | సుధియోః |
| సుధియః | సుధియః | సుధీభిః | సుధీభ్యః | సుధీభ్యః | సుధియామ్ | సుధీషు |

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| గారీ-గారం | గారీమ్ | గారిణా | గారిణే | గార్యాః | గార్యాః | గార్యామ్ |
| గార్యౌ | గార్యౌ | గారీభ్యామ్ | గారీభ్యామ్ | గారీభ్యామ్ | గార్యోః | గార్యోః |
| గార్యః | గార్యః | గారీభిః | గారీభ్యః | గారీభ్యః | గారీణామ్ | గారీషు |

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| ప్రధీ | ప్రధీ | ప్రధ్యా<br>ప్రధినా | ప్రధ్యే<br>ప్రధినే | ప్రధ్యః<br>ప్రధినః | ప్రధ్యః<br>ప్రధినః | ప్రధ్యి<br>ప్రధిని |
| ప్రధ్యౌ | ప్రధ్యౌ | ప్రధీభ్యామ్ | ప్రధీభ్యామ్ | ప్రధీభ్యామ్ | (ప్రధ్యోః ప్రధినోః) - | ,, |
| ప్రధ్యః | ప్రధ్యః | ప్రధీభిః | ప్రధీభ్యః | ప్రధభ్యః | ప్రధ్యామ్ | ప్రధీషు |

ఉ కారాంతములు పుం. శంభు=శివుడు; స్త్రీ. ధేను=ఆవు; న. పుం-మధు=తేనె

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| శంభుః-శంభో | శంభుమ్ | శంభునా | శంభవే | శంభోః | శమ్భోః | శమ్భౌ |
| శమ్భూ | శంభూ | శమ్భుభ్యామ్ | శమ్భుభ్యామ్ | శమ్భుభ్యామ్ | సమ్భ్వోః | శమ్భ్వోః |
| శమ్భవః | శంభూన్ | శమ్భుభిః | శమ్భుభ్యః | శమ్భుభ్యః | శమ్భూనామ్ | శమ్భుషు |
| ధేనుః-ధేనో | ధేనుమ్ | ధేన్వా | ధేనవే-ధేన్వై | ధేన్వాః-ధేనోః | ధేన్వాః-ధేనోః | ధేన్వామ్ ధేనౌ |
| ధేనూ | ధేనూ | ధేనుభ్యామ్ | ధేనుభ్యామ్ | ధేనుభ్యామ్ | ధేన్వోః | ధేన్వోః |
| ధేనవః | ధేనూః | ధేనుభిః | ధేనుభ్యః | ధేనుభ్యః | ధేనూనామ్ | ధేనుషు |
| మధు-మధో | మధు | మధునా | మధునే | మధునః | మధునః | మధుని |
| మధునీ | మధునీ | మధుభ్యామ్ | మధుభ్యామ్ | మధుభ్యామ్ | మధునోః | మధునోః |
| మధూని | మధూని | మధుభిః | మధుభ్యః | మధుభ్యః | మధూనామ్ | మధుషు |

ఊ కారాంతములు. పుం. ఖలపూః=కళ్లముఊడ్చువాడు; స్త్రీ వధూ=పెండ్లికూతురు; న. పుం. లేవు

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| ఖలపూః | ఖలప్వమ్ | ఖలప్వా | ఖలప్వే | ఖలప్వః | ఖలప్వః | ఖలప్వి |
| ఖలప్వౌ | ఖలప్వౌ | ఖలపూభ్యామ్ | ఖలపూభ్యామ్ | ఖలపూభ్యామ్ | ఖలప్వోః | ఖలప్వోః |
| ఖలప్వః | ఖలప్వః | ఖలపూభిః | ఖలపూభ్యః | ఖలపూభ్యః | ఖలప్వామ్ | ఖలపూషు |

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| వధూః-వధు | వధూమ్ | వధ్వా | వధ్వై | వధ్వాః | వధ్వాః | వధ్వామ్ |
| వధ్వౌ | వధ్వౌ | వధూభ్యామ్ | వధూభ్యామ్ | వధూభ్యామ్ | వధ్వోః | వధ్వోః |
| వధ్వః | వధూః | వధూభిః | వధూభ్యః | వధూభ్యః | వధూనామ్ | వధూషు |

ఋ కారాంతములు. పుం. ధాతృ=బ్రహ్మ; స్త్రీ. మాతృ=తల్లి; న. పుం. కర్తృ=చేయునది

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| ధాతా-ధాతః | ధాతారమ్ | ధాత్రా | ధాత్రే | ధాతుః | ధాతుః | ధాతరి |
| ధాతారౌ | ధాతారౌ | ధాతృభ్యామ్ | ధాతృభ్యామ్ | ధాతృభ్యామ్ | ధాత్రోః | ధాత్రోః |
| ధాతారః | ధాతౄన్ | ధాతృభిః | ధాతృభ్యః | ధాతృభ్యః | ధాతౄణామ్ | ధాతృషు |
| మాతా-మాతః | మాతరమ్ | మాత్రా | మాత్రే | మాతుః | మాతుః | మాతరి |
| మాతరౌ | మాతరౌ | మాతృభ్యామ్ | మాతృభ్యామ్ | మాతృభ్యామ్ | మాత్రోః | మాత్రోః |
| మాతరః | మాతౄః | మాతృభిః | మాతృభ్యః | మాతృభ్యః | మాతౄణామ్ | మాతృషు |
| కర్తృ-కర్తృ కర్తః | కర్తృ | కర్తృణా కర్త్రా | కర్తృణే కర్త్రే | కర్తృణః కర్తుః | కర్తృణః కర్తుః | కర్తృణి కర్తరి |
| కర్తృణీ | కర్తృణీ | కర్తృభ్యామ్ | కర్తృభ్యామ్ | కర్తృభ్యామ్ | (కర్తృణోః-కర్త్రోః) - | ,, |
| కర్తౄణి | కర్తౄణి | కర్తృభిః | కర్తృభ్యః | కర్తృభ్యః | కర్తౄణామ్ . | కర్తృషు |

౧ అకారాంతములు. పుం. రామః=రాముడు; స్త్రీ. జర=ముసలితనము; న. పుం. ఫలము = పండు

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| రామః-రామ | రామం | రామేణ | రామాయ | రామాత్ | రామస్య | రామే |
| రామౌ | రామౌ | రామాభ్యామ్ | రామాభ్యామ్ | రామాభ్యామ్ | రామయోః | రామయోః |
| రామాః | రామాన్ | రామైః | రామేభ్యః | రామేభ్యః | రామాణాం | రామేషు |

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| రామ-రమే | రమామ్ | రమయా | రమాయై | రమాయాః | రమాయాః | రమాయామ్ |
| రమే | రమే | రమాభ్యామ్ | రమాభ్యామ్ | రమాభ్యామ్ | రమయోః | రమయోః |
| రమాః | రమాః | రమాభిః | రమాభ్యః | రమాభ్యః | రమాణాం | రమాసు |

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| ఫలమ్ | ఫలమ్ | ఫలేన | ఫలాయ | ఫలాత్ | ఫలస్య | ఫలే |
| ఫలే | ఫలే | ఫలాభ్యామ్ | ఫలాభ్యామ్ | ఫలాభ్యామ్ | ఫలయోః | ఫలయోః |
| ఫలాని | ఫలాని | ఫలైః | ఫలేభ్యః | ఫలేభ్యః | ఫలానామ్ | ఫలాసు |

# సర్వనామ శబ్దములు



తత్ శబ్దము వాడు=పుం, ఆమె=స్త్రీ, అది=నపు.

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| సః | తమ్ | తేన | తస్మై | తస్మాత్ | తస్య | తస్మిన్ |
| తౌ | తౌ | తాభ్యామ్ | తాభ్యామ్ | తాభ్యామ్ | తయోః | తయోః |
| తే | తాన్ | తైః | తేభ్యః | తేభ్యః | తేషామ్ | తేషు |
| సా | తామ్ | తయా | తస్యై | తస్యాః | తస్యాః | తస్యామ్ |
| తే | తే | తాభ్యామ్ | తాభ్యామ్ | తాభ్యామ్ | తయోః | తయోః |
| తాః | తాః | తాభిః | తాభ్యః | తాభ్యః | తాసామ్ | తాసు |
| తత్ | తత్ | తేన | తస్మై | తస్మాత్ | తస్య | తస్మిన్ |
| తే | తే | తాభ్యామ్ | తాభ్యామ్ | తాభ్యామ్ | తయోః | తయోః |
| తాని | తాని | తైః | తేభ్యః | తేభ్యః | తేషామ్ | తేషు |

యత్ శబ్దము ఎవడు=పుం. ఏమె=స్త్రీ ఏది=న. పుం.

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| యః | యమ్ | యేన | యస్మై | యస్మాత్ | యస్య | యస్మిన్ |
| యౌ | యౌ | యాభ్యామ్ | యాభ్యామ్ | యాభ్యామ్ | యయోః | యయోః |
| యే | యాన్ | యైః | యేభ్యః | యేభ్యః | యేషామ్ | యేషు |
| యా | యామ్ | యయా | యస్యై | యస్యాః | యస్యాః | యస్యామ్ |
| యే | యే | యాభ్యామ్ | యాభ్యామ్ | యాభ్యామ్ | యయోః | యయోః |
| యాః | యాః | యాభిః | యాభ్యః | యాభ్యః | యాసామ్ | యాసు |
| యత్ | యత్ | యేన | | | | |
| యే | యే | శేషం పుం. లింగవత్ | | | | |
| యాని | యాని | | | | | |

ఏతత్ శబ్దము ఇతడు=పుం, ఈమె=స్త్రీ; ఇది = న. పుం.

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| ఏషః | ఏతమ్-ఏనమ్ | ఏతేన-ఏనేన | ఏతస్మై | ఏతస్మాత్ | ఏతస్య | ఏతస్మిన్ |
| ఏతౌ | ఏతౌ-ఏనౌ | ఏతాభ్యామ్ | ఏతాభ్యామ్ | ఏతాభ్యామ్ | (ఏతయోః ఏనయోః) | - ,, |
| ఏతే | ఏతాన్-ఏనాన్ | ఏతైః | ఏతేభ్యః | ఏతాభ్యః | ఏతేషామ్ | ఏతేషు |

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| ఏషా | ఏతామ్-ఏనామ్ | ఏతయా | ఏతస్యై | ఏఫస్యాః | ఏతస్యాః | ఏతస్యామ్ |
| ఏతే | ఏతే-ఏనే | ఏతాభ్యామ్ | ఏతాభ్యామ్ | ఏతాభ్యామ్ | (ఏతయోః-ఏనయోః) - ,, | |
| ఏతాః | ఏనాః | ఏతాభిః | ఏతాభ్యః | ఏతాభ్యః | ఏతాసామ్ | ఏతాసు |

| | | |
|---|---|---|
| ఏతత్ | ఏతత్-ఏనత్ | శేషం. పుం. వత్ |
| ఏతే | ఏతే-ఏనే | |
| ఏతాని | ఏతాని-ఏనాని | |

కిమ్-శబ్దః పుం-ఎవడు, స్త్రీ-ఎవతె. న. పు = ఏది

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| కః | కమ్ | కేన | కస్మై | కస్మాత్ | కస్య | కస్మిన్ |
| కౌ | కౌ | కాభ్యామ్ | కాభ్యామ్ | కాభ్యామ్ | కయోః | కయోః |
| కే | కాన్ | కైః | కేభ్యః | కేభ్యః | కేషామ్ | కేషు |
| కా | కామ్ | కయా | కస్యై | కస్యాః | కస్యాః | కస్యామ్ |
| కే | కే | కాభ్యామ్ | కాభ్యామ్ | కాభ్యామ్ | కయోః | కయోః |
| కాః | కాః | కాభిః | కాభ్యః | కాభ్యః | కాసామ్ | కాసు |

| | | |
|---|---|---|
| కిం | కిం | శేషం పుం. వత్ |
| కే | కే | |
| కాని | కాని | |

సర్వః. పుం. = అందరు మగవారు. స్త్రీ = అందరు స్త్రీలు న. పుం.=అన్నివస్తువులు

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| సర్వః-సర్వ | సర్వమ్ | సర్వేణ | సర్వస్మై | సర్వస్మాత్ | సర్వస్య | సర్వస్మిన్ |
| సర్వౌ | సర్వౌ | సర్వాభ్యామ్ | సర్వాభ్యామ్ | సర్వాభ్యామ్ | సర్వయోః | సర్వయోః |
| సర్వే | సర్వాన్ | సర్వైః | సర్వేభ్యః | సర్వేభ్యః | సర్వేషాసు | సర్వేషు |

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| సర్వా-సర్వే | సర్వామ్ | సర్వయా | సర్వస్యై | సర్వస్యాః | సర్వస్యాః | సర్వస్యామ్ |
| సర్వే | సర్వే | సర్వాభ్యామ్ | సర్వాభ్యాం | సర్వాభ్యాం | సర్వయోః | సర్వయోః |
| సర్వాః | సర్వాః | సర్వాభిః | సర్వాభ్యః | సర్వాభ్యః | సర్వాసామ్ | సర్వాసు |

| | | |
|---|---|---|
| సర్వమ్-సర్వ | సర్వమ్ | శేషం - పుం. వత్ |
| సర్వే | సర్వే | |
| సర్వాణి | సర్వాణి | |

ప్రథమ శబ్దః  పుం=మొదటివాడు;  స్త్రీ=మొదట స్త్రీ;  న. పుం. = మొదటిది.

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| ప్రథమః-ప్రథమ | ప్రథమం | ప్రథమేణ | ప్రథమాయ | ప్రథమాత్ | ప్రథమస్య | ప్రథమే |
| ప్రథమౌ | ప్రథమౌ | ప్రథమాభ్యామ్ | ప్రథమాభ్యామ్ | ప్రథమాభ్యామ్ | ప్రథమయోః | ప్రథమయోః |
| ప్రథమాః | ప్రథమాన్ | ప్రథమైః | ప్రథమేభ్యః | ప్రథమేభ్యః | ప్రథమానామ్ | ప్రథమేషు |

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| ప్రథమా | ప్రథమాం | ప్రథమయా | ప్రథమాయై | ప్రథమాయాః | ప్రథమాయాః | ప్రథమాయామ్ |
| ప్రథమే | ప్రథమే | ప్రథమాభ్యామ్ | ప్రథమాభ్యామ్ | ప్రథమాభ్యామ్ | ప్రథమయోః | ప్రథమయోః |
| ప్రథమాః | ప్రథమాః | ప్రథమాభిః | ప్రథమాభ్యః | ప్రథమాభ్యః | ప్రథమానాం | ప్రథమాసు |

| | | |
|---|---|---|
| ప్రథమం | ప్రథమం | శేషం పుం. వత్ |
| ప్రథమే | ప్రథమే | |
| ప్రథమాణి | ప్రథమాణి | |

ఏకః. సంఖ్యావాచకమైతే నిత్యైక వచనాంతమగును. పుం. స్త్రీ. న. పుం. లలో

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| ఏకః-ఏక | ఏకమ్ | ఏకేన | ఏకస్మై | ఏకస్మాత్ | ఏకస్య | ఏకస్మిన్ |
| ఏకా | ఏకామ్ | ఏకయా | ఏకస్యై | ఏకస్యాః | ఏకస్యాః | ఏకస్యామ్ |
| ఏకమ్ | ఏకమ్ | శేషమ్ పుం. వత్ | | | | |

ఉభయశబ్దము - పుం - రెండు అవయవములు గలవాడు స్త్రీ-కలస్త్రీ న. పుం-కలది

దీనికి ద్వివచనములేదు.

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| ఉభయః-ఉభయ | ఉభయమ్ | ఉభయేన | ఉభయస్మై | ఉభయస్మాత్ | ఉభయస్య | ఉభయస్మిన్ |
| ఉభయే | ఉభయాన్ | ఉభయైః | ఉభయేభ్యః | ఉభయేభ్యః | ఉభయేషామ్ | ఉభయేషు |

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| ఉభయా | ఉభయామ్ | ఉభయయా | ఉభయస్యై | ఉభయస్యాః | ఉభయస్యాః | ఉభయస్యామ్ |
| ఉభయే | ఉభయాః | ఉభభిః | ఉభయాభ్యః | ఉభయాభ్యః | ఉభయసామ్ | ఉభయాసు |

| | | |
|---|---|---|
| ఉభయం | ఉభయం | శేషం పుం. వత్ |
| ఉభయాని | ఉభయాని | |

ద్విశబ్దః - ఉభయశబ్ద-నిత్యద్వివచనాన్తః పుం. - ఇద్దరు స్త్రీ. - ఇద్దరు న. పుం. - రెండు

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| ద్వౌ | ద్వౌ | ద్వాభ్యామ్ | ద్వాభ్యామ్ | ద్వాభ్యామ్ | ద్వయోః | ద్వయోః |
| ద్వే | ద్వే | | | | | |
